అమరవీరులకు ఘన నివాళి

అమరవీరులకు నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్ అంకిత్

కంఠేశ్వర్, జనవరి 30: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిరణ్‌కుమార్, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్, జనవరి 30: గాంధీ వర్ధంతి సందర్భంగా రుద్రూర్ మండల సమీకృత భవనంలో తహసీల్దార్ తారాబాయి, ఎంపీడీవో సురేశ్‌బాబు తమ సిబ్బందితో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

మహాత్ముడికి ఘన నివాళి

మోర్తాడ్/మాక్లూర్, జనవరి 30: మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పోచంపాడ్ ప్రాజెక్ట్ వద్ద గురువారం అధికారులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్ఈ లాల్‌సింగ్, డీఈఈలు గణేశ్, సుకుమార్, రఘుపతి, గంగాభూషణ్, శంకర్, సూపరింటెండెంట్లు గోదావరి, రవీందర్, ఏఈఈలు మాణి క్యం,అక్తరుద్దీన్, భూమన్న పాల్గొన్నారు. కమ్మర్‌పల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాలెపునర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సుంకెటరవి, ప్రదీప్, పాషా, శ్రీనివాస్, శేఖర్, రాజేంద్రప్రసాద్, గంగారెడ్డి, కిషన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నేడు కిరణ్‌కుమార్ వర్ధంతి

మాక్లూర్, జనవరి 30: జిల్లా వ్యాప్తంగా కిరణ్‌కుమార్ 34 వర్ధంతి శుక్రవారం నిర్వహించాలని పీవైఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేశెట్టి సాయారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని బోర్గాం(కె) గ్రామంలో సభ నిర్వహించనున్నామని, హాజరు కావాలని కోరారు. కిరణ్‌కుమార్ పీవైఎల్ తొలి కన్వీనర్‌గా యువకులను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, సింగిల్ నంబర్ లాటరీలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని పేర్కొన్నారు.

కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

నవీపేట,జనవరి 30: మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న వేముల పల్లి కిరణ్‌కుమార్ స్మారక కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంఘం నాయకులు సాయిలు, హన్మాండ్లు, గంగాధర్, ఎస్‌కే రేహాన్ తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ.. కాంగ్రెస్ కండ్లు తెరిపించు!

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు
- '420' హామీలను అమలుచేయాలని డిమాండ్

మోర్తాడ్/ భీమ్‌గల్/ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/బాల్కొండ/ఏర్గట్ల, జనవరి 30: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ వినూత్న కార్యక్రమం చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కండ్లు తెరిపించాలని కోరుతూ గాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు జిల్లా కేంద్రంతోపాటు కమ్మర్‌పల్లి, మోర్తాడ్, వేల్పూర్, భీమ్‌గల్, బాల్కొండ, ఏర్గట్ల, ఆర్మూర్‌టౌన్, రుద్రూర్ తదితర మండలాల్లో మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. అధికారం చేపట్టి 420 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఏ ఒక్క హామీని అమలుచేయలేదన్నారు. కమ్మర్‌పల్లి, మోర్తాడ్, వేల్పూర్ మండలాల్లో చేపట్టిన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు రేగుంటదేవేందర్, కల్లెడ ఏలియా, నాగధర్‌లతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఏర్గట్లలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజపూర్ణనందం, మాజీ ఎంపీపీ కొలి ప్యాక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంపీడీసీ మధుసూదన్, విండో చైర్మన్లు బర్మచిన్న నర్సయ్య, పెద్దకాపు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. మాజీ ఎంపీపీ మహేశ్, మాజీ జడ్పీటీసీ, రవి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భగత్, జడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మోయిజ్, నాయకులు శర్మనాయక్, రాజేశ్వర్, రాములు, శ్రీనివాస్, లింబాద్రి, నర్సయ్య,రాజు నాయక్, రజాక్ పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజేశ్వర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుద్రూర్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన వారిలో బీఆర్ఎస్ నాయకులు గాండ్ల మధు, సాయిలు, ఆర్.పోచయ్య, చాంద్‌పాషా ఉన్నారు. బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, శరత్, వెంకటేశ్, రామరాజుగౌడ్, షేక్ రహీమొద్దీన్, చంద్రముని, ప్రసాద్‌రావు, అశోక్, శివ, కిశోర్ గౌడ్, గౌతం పాల్గొన్నారు.

భీమ్‌గల్, ఏర్గట్లలో గాంధీ విగ్రహాలకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోరాడ్, కమ్మర్‌పల్లిలో గాంధీ విగ్రహాలకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్మూర్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో..

వేల్పూర్‌లో..

రుద్రూర్‌లో..

ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన పోరాడుతాం

మోర్తాడ్‌లో విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మోర్తాడ్, జనవరి 30: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. వందరోజుల్లో హామీలను అమలుచేస్తామని చెప్పి 420 రోజులు గడుస్తున్నా అమలుచేయకపోవడం ప్రజలను వంచించడమేనని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. మోర్తాడ్ బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం పార్టీ మోర్తాడ్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా విలేకరులతో మాట్లాడారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక కాంగ్రెస్ ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతున్నదని అన్నారు. పాపాయిపవన్, జేసీగంగారెడ్డి, గందంమహిపాల్, దడివెనవీన్, ద్యావతిఅశోక్, భూమారెడ్డి, గంగాధర్, చిన్నారెడ్డి, పుప్పాలరాజేశ్వర్, కటికెశ్రీనివాస్, మురళీ, లింబాద్రి, మహేందర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

బాల్కొండలో విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బాల్కొండ, జనవరి 30 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని వీ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అమలుకు నోచుకుని ఎన్నో హామీలనిచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్నదని మండిపడ్డారు. హామీలను అమలుచేసే వరకూ బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో విండో చైర్మన్ సూరజ్‌రెడ్డి, మండల నాయకులు దాసరి వెంకటేశ్, గాండ్ల రాజేశ్, సాగర్, కన్న పోశెట్టి, ఫయాజ్‌అలీ, ఇఫ్తేకార్, రామరాజుగౌడ్, బాలరాజ్, శరత్, సూరజ్‌రెడ్డి, ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

ఒక్కటై కదిలారు.. కాలువను శుభ్రం చేసుకున్నారు..

రాంపూర్ గ్రామ శివారులో జేసీబీతో కాలువలోని పూడికను తీయించుకుంటున్న రైతులు

అధికారులను కదిలించిన 'నమస్తే తెలంగాణ' కథనాలు

నవీపేట,జనవరి 30: పంటలు పండించుకునేందుకు రైతులందరూ ఒక్కటై కదిలారు. నీటిపారుదల శాఖ అధికారుల సహాయ,సహకారాలతో కాలువల్లో జేసీబీతో పూడికతీత పనులను చేపట్టి శుభ్రం చేసుకున్నారు. రెండు రోజులుగా 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన వరుస కథనాలకు ఇరిగేషన్ అధికారులు స్పందించారు. ఈఈ బాల్‌రాం,ఏఈ ప్రణయ్‌రెడ్డి మండలంలోని రాంపూర్, ఫత్తేనగర్ గ్రామాల పరిధిలోని డీ/50/ 10/5 కాలువను పరిశీలించి ఆయకట్టు రైతులతో బుధవారం సమావేశమయ్యారు. తమకు ఈ కాలువ మరమ్మతు పనులు చేపట్టేందుకు ప్రొవిజన్ లేదని, రైతులే కాలువలోని పూడికను తొలగించుకోవాలని సహకారం అందిస్తామని సూచించారు. దీంతో రాంపూర్, ఫత్తేనగర్ ఆయకట్టు రైతులు జేసీబీతో రెండు కిలోమీటర్ల పొడవు వరకు ఉన్న కాలువను శుభ్రం చేసుకున్నారు.దీంతో రైతులు సాగునీటి కోసం పడుతున్న బాధలు తీరాయి. యాసంగిలో వేసిన పంటలు ఎండిపోకుండా అలీసాగర్ లిఫ్టు ద్వారా రాంపూర్, ఫత్తేనగర్ చివరి ఆయకట్టుకు విడుతల వారీగా సాగునీరు అందిస్తామని ఇరిగేషన్ ఈఈ బాలరాం, ఏఈ ప్రణయ్‌రెడ్డి పేర్కొన్నారు.

జీతాలు ఇప్పించాలంటూ వినతి

బాల్కొండ, జనవరి 30: మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,వెంటనే విడుదల చేయాలని మండలంలోని ఉపాధి హామీ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డికి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఏపీవో ఇందిరా, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

పశు పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి

ఆర్మూర్‌టౌన్, జనవరి 30: పశువుల పెంపకానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎదుగుదలపై పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జియావుద్దీన్ గురువారం పశువుల పెంపకదారులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని పశువుల దవాఖానలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ర్యాలీ

మోర్తాడ్, జనవరి 30: సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని కోరుతూ కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చేపడుతామని సీఎం చెప్పి నాలుగు నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ వర్గీకరణ చేయకపోవడంతో మాదిగ ఉపకులాలకు న్యాయం జరగడం లేదన్నారు. తక్షణమే వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేశారు.

'అపార్'పై ఉపాధ్యాయులకు అవగాహన

ఆర్మూర్‌టౌన్,జనవరి 30: పట్టణంలోని ఎంఈవో కార్యాలయంలో అపార్(ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రి) నమోదుపై ఉపాధ్యాయులకు ఎంఈవో రాజగంగారాం గురువారం అవగాహన కల్పించారు. ఈ నంబర్ విద్యార్థి చదువు పూర్తయ్యే వరకు కొనసాగుతుందని, తల్లిదండ్రుల సమ్మతి పత్రాన్ని తీసుకొని నంబర్‌ను జనరేట్ చేయాలని సూచించారు.

మంజీరా తీర ప్రాంతంలో పట్టా భూముల పరిశీలన

హంగర్గ శివారులో పట్టా భూములను పరిశీలిస్తున్న బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

పోతంగల్, జనవరి 30: మండలంలోని హంగర్గ మంజీరానది తీరంలో ఉన్న పట్టా భూములను సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం పరిశీలించారు. తీరంలోని డికాస్టింగ్ పట్టా భూముల్లో ఇసుకను తొలగిస్తే.. తాము సాగు చేసుకుంటామని గతంలో రైతులు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సబ్ కలెక్టర్.. స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఆయనవెంట తహీల్దార్ గంగాధర్, ఏవో నిశిత, ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ, భూగర్భ, మైనింగ్ అధికారులు ఉన్నారు.

కోటగిరిలో వివాదాస్పద స్థలం..

కోటగిరి, జనవరి 30: మండల కేంద్రంలో ఆక్రమణకు గురైన వివాదాస్పద స్థలాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం పరిశీలించారు. ఇరిగేషన్ కెనాల్ సరిహద్దులను పరిశీలించిన ఆయన.. సర్వే నిర్వహించి తనకు నివేదికను అందజేయాలని తహసీల్దార్ గంగాధర్‌కు ఆదేశించారు. ఆయనతోపాటు కోలగిరి ఇన్‌చార్జి తహల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

అధికారులు పట్టించుకోరా..?

ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నా.. అధికారులు పట్టించుకోరా..? అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంజర భూమయ్య మండిపడ్డారు. ఆక్రమణకు గురవుతున్న కాలువను ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. కోటగిరిలోని నిజాంసాగర్ కాలువ డీ 28 -1,2 కాలువ హద్దు ఆక్రమణకు గురవుతుందని 20 రోజుల క్రితం పలు పార్టీల నాయకులు ఆందోళన చేశారన్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు రాందాస్, జిల్లా నాయకులు సాయిలు, గంగాధర్, సీపీఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్, వేముల నవీన్, రైతులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

వినాయక్‌నగర్, జనవరి 30: భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన నగరంలో చోటుచేసుకున్నది. వన్‌టౌన్ ఎస్సై-2 మొదులయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని మిర్చి కాంపౌండ్‌కు చెందిన ఠాగూర్ శివాజీ.. మెదక్ జిల్లా రామాయంపేట్‌కు చెందిన ప్రమోద్‌గౌడ్ ప్రేమించుకొని, రెండేండ్ల క్రితం వివాహం చేసుకున్నారు. కొంత కాలంగా భర్త ఆమెను తరచూ వేధిస్తున్నాడు. దీంతో విసిగిపోయిన ఆమె కొన్ని రోజుల క్రితం నగరంలోని తల్లిగారింటికి వచ్చింది. బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కొద్ది సేపటికి ఇంట్లో వారు వచ్చి గమనించి వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ ఎస్సై-2 మొగులయ్య వివరాలు సేకరించారు.

జీజీహెచ్ స్థాయిని వెయ్యి పడకలకు పెంచాలి

ఖలీల్‌వాడి, జనవరి 30: నగరంలోని ప్రభుత్వ జనరల్ దవాఖాన స్థాయిని వెయ్యి పడకలకు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, జీఎంసీ వైస్ ప్రిన్సిపాల్ జలగం తిరుపతిరావు అన్నారు. జీజీహెచ్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జనరల్ బాడీ సమావేశం పి.సుధాకర్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది కలిసి పనిచేస్తూ దవాఖానకు గుర్తింపు తేవాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ ప్రభుత్వాన్ని కోరారు. మినిమమ్ వెజ్ బోర్డుకు ఎంపికైన యూసుఫ్‌కు కార్మికులు శాలువా కప్పి సన్మానించారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య, నాయకులు హైమది, భాగ్యలక్ష్మి, స్వరూప, కవిత, వెంకట్, వెంకటేశ్, రాధాకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు

4,5వ తేదీల్లో పీడీఎస్‌యూ కౌన్సిల్

డిచ్‌పల్లి, జనవరి 30: భద్రాచలంలో ఫిబ్రవరి 4,5వ తేదీల్లో నిర్వహించనున్న పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ వాల్‌పోస్టర్లను టీయూలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఎదుట గురువారం ఆవిష్కరించారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, డాక్టర్ కర్క గణేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు వినోద్, నాగేశ్, సునీల్, సంతోష్, ప్రసాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

శుభముహూర్తాలు షురూ..!

సుభాష్‌నగర్, జనవరి 30: మాఘమాసం ప్రారంభం కావడంతో శుభ ముహూర్తాలు ప్రారంభమయ్యాయి. జనవరి ఒకటో తేదీ నుంచి శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని పండితులు చెబుతున్నారు. ఫిబ్రవరిలో 2, 3, 7, 13, 14, 15, 18, 19, 20, 21, 23, 25, మార్చి నెలలో 1, 2, 6, 7, 12, 16 శుభకార్యాలకు అనుకూలమైన రోజులని వారు పేర్కొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

కోటగిరి, జనవరి 30: కోటగిరి మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీని మండల ప్రత్యేకాధికారి ఎంఏ అలీం అహ్మద్ గురువారం సందర్శించారు. విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందజేయాలని సూచించారు. ఆయనవెంట ఏవో రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ ముబీన్ ఉన్నారు.

విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్సై బైక్ చోరీ

వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై హరిబాబు

వినాయక్‌నగర్, జనవరి 30: విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్సై బైక్ చోరీ చేసిన ఘటన నగరంలో చోటుచేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ ట్రాఫిక్ ఆర్ఎస్సై చంద్రశేఖర్‌రావు రెండు రోజుల క్రితం కంఠేశ్వర్ జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. తన బైక్‌ను ఓ దుకాణం పక్కన నిలిపి ఉంచాడు. కొద్ది సమయానికి చూడగా.. బైక్ కనిపించలేదు. దీంతో దుకాణాదారులను విచారించగా.. ఎవరో బైక్‌ను తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ విషయమై ఆయన త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు దుండగులను గుర్తించి గురువారం పట్టుకున్నారు. చంద్రశేఖర్‌నగర్ కాలనీకి చెందిన ముజాహిద్, మజీద్ కలిసి బైక్ చోరీ చేసినట్లు త్రీ టౌన్ ఎస్సై హరిబాబు తెలిపారు. వారి నుంచి బైక్ స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించామన్నారు. నిందితులు గతంలో కూడా బైక్ చోరీ కేసులో పట్టుబడి, జైలుకు వెళ్లి వచ్చారని ఎస్సై తెలిపారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

మోస్రా (చందూర్), జనవరి 30: ఎమ్మార్పీఎస్ మోస్రా గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుడుం విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా ఆర్.సాయిలు, కార్యదర్శిగా దావుల విజయ్ కుమార్, కోశాధికారిగా సంగెపు గంగారాము, ప్రచార కార్యదర్శిగా నర్సడి గల్ల గంగాధర్ ఎన్నికయ్యారు.

బీఈడీ పరీక్ష ఫీజు చెల్లించాలి

డిచ్‌పల్లి, జనవరి 30: టీయూ పరిధిలోని బీఈడీ పరీక్షల ఫీజు నోటిఫికేషన్ విడులైనట్లు పరీక్షల నియంత్రణ అధికారిణి ఎం.అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ రెండో సంవత్సరం మూడో సెమిస్టర్ (రెగ్యులర్) విద్యార్థులు ఫిబ్రవరి 8వ తేదీ వరకు, రూ.వంద అపరాధ రుసుముతో ఫిబ్రవరి పదో తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలంగాణ యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు తెలిపారు.

గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు

ధర్పల్లి, జనవరి 30: మండలంలోని ఐదు గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరైనట్లు తహసీల్దార్ మాలతి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్‌రాజ్ తెలిపారు. మండలంఓని వాడి గ్రామంలో పంచాయతీ భవనం నిర్మించేందుకు అనువైన స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి తహసీల్దార్ గురువారం పరిశీలించారు. వాడి. స్వల్పబండ తండాకు ఎన్ఆర్ఈజీఎస్, బెల్యాతండా, ఇందిరానగర్ తండా, మెబిన్ సాబ్ తండాకు ఎస్టీ ఎస్‌డీఎఫ్ నుంచి రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు.

పీహెచ్‌సీని పాతభవనం వద్దనే నిర్మించాలి

సిరికొండ, జనవరి 30: మండలంలోని చీమన్‌పల్లి గ్రామానికి మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పాత భవనం స్థలంలోనే నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పీహెచ్‌సీ నిర్మాణం కోసం తహసీల్దార్ రవీందర్‌రావు గ్రామ పంచాయతీ వెనుక ఉన్న స్థలాన్ని బుధవారం పరిశీలించారు. అక్కడ భవనం నిర్మిస్తే బాగుంటుందన్నారు. కాగా.. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అప్పట్లో రూ.20లక్షలను పీహెచ్‌సీ నిర్మాణం కోసం మంజూరు చేయించారని, గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రం వద్ద స్థలాన్ని సర్వే చేశారని గ్రామస్తులు తెలిపారు. అక్కడే నిర్మించాలని, లేని పక్షంలో ఆ స్థలం ఆక్రమణకు గురవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు గ్రామస్తులతో సమావేశం ఏర్పాటుచేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మార్కెట్‌లోకి న్యూ హీరో డెస్టినీ 125 సీసీ రిట్రో

బైక్‌ను విడుదల చేస్తున్న నుడా చైర్మన్ కేశ వేణు, షోరూం యాజమాన్యం మహిపాల్‌రెడ్డి, జయరెడ్డి, సిబ్బంది

ఖలీల్‌వాడి, జనవరి 30: న్యూ హీరో డెస్టినీ 125 సీసీ రిట్రో బైక్‌ను నగరంలోని వేంకటేశ్వర షోరూంలో గురువారం విడుదల చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నుడా చైర్మన్ కేశ వేణు, షోరూం యజమాని నల్ల మహిపాల్‌రెడ్డి, జయరెడ్డి మాట్లాడుతూ.. బైకును ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారని తెలిపారు. వాహనం ఐదు రంగుల్లో అందుబాటులో ఉన్నదన్నారు. లీటర్‌కు 59కిలోమీటర్లు ఇచ్చే రిట్రో బైక్ ఎక్స్ షోరూం ధర రూ.82,192 నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Mohammed Younus @Mohd Younus** S/o. Mohd. Zaheeruddin @ Shaik Zaheeruddin, Age: 42 Yrs, Occ:Business, R/o. H.No. 4-1-591/1B, Shakkar Nagar X Road, Near Unique Public School, Bodhan Town, Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot property. The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whats